# దివ్యాంగులలో సృజనాత్మకత వెలికితీయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం: దివ్యాంగులలో సృజనాత్మకత వెలికి తీసి వారిని ప్రోత్సహించాలని, వారు ఎందులోనూ తీసిపోరని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ప్రతీ నెల మూడవ శుక్రవారం స్వాభిమాన్ వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జనవరి 17న శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ మండలాల నుంచి వచ్చిన దివ్యాంగుల నుండి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, జిల్లా పరిషత్ సిఇఓ శ్రీధర్ రాజ్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కవితతో కలసి వినతులు స్వీకరించారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముందుగా రిజిస్ట్రేషన్ కౌంటర్ పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఆరాతీసి పలు సూచనలు సలహాలు అందజేసిన అనంతరం మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా నిలిచి, ప్రభుత్వ పరంగా చేయూతనివ్వడం జరుగుతుందని, ప్రతీ నెల మూడవ శుక్రవారం దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ (స్వాభిమాన్) వినతుల స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగిం చుకోవాలని, దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరన్నారు. స్వాభిమాన్ కార్యక్రమంలో డీపీఓ కె.భారతీసౌజన్య, జిల్లా ఉపాధి కల్పనాధికారిణి సుధా, గృహ నిర్మాణం సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.నగేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం.సూర్య కిరణ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికుమార్, జిల్లా నలుమూలల నుంచి పలువురు దివ్యాంగులు, బధిరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకం
### ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: దేశాభివృద్ధి యువత చేతుల్లో ఉందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్‌లు అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 22వ రాష్ట్ర మహాసభల గోడ పత్రి కలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ రాష్ట్ర మహా సభలకు శ్రీకాకుళం వేదిక కావడం గర్వకారణం అని, ఫిబ్రవరి 6 నుంచి 9వ తేదీ వరకు నిర్వ హించనున్న ఈ మహాసభల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షులు చాపర సుందర్ లాల్, ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఆహ్వాన సంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొన్న శ్రీనివాస రావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం నిర్మూలనకు కృషి

విశాలాంధ్ర - పలాస: పలాస కాశీబుగ్గ పుర పాలక సంఘ పరిధిలో పారిశుధ్యం నిర్మూలనకు కృషి చేస్తున్నానని మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు అన్నారు. శుక్రవారం మూడు రోడ్ల కూడలి వద్ద గల ప్రధాన కాలువలోని పూడికలను తొలగించే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి చెత్త సేకరణకు వార్డుల్లోకి వస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే డోర్ టు డోర్ చెత్తను సేకరించే పాయింట్లను శుభ్రపరిచే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్ర మంలో ఆయనతోపాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## ఒడియా బ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - మందస: మందస శ్రీ నరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం రాష్ట్ర ఒడియా బ్రాహ్మణ సంఘం వార్షిక ఆంగ్ల క్యాలెండర్ ను సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శివాజీ పాణిగ్రాహి, రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్ పాణిగ్రాహి, లీగల్ అడ్వైజర్ లలటేందు నాయక్, మందస మండల ఒడియా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ పాడి, మండల కార్యదర్శి ప్రదీప్ కుమార్ సాహూ, మందస గ్రామ ఒడియా బ్రాహ్మణ సమాజ్ అధ్యక్షులు నిర్మల పాణిగ్రాహి, కార్యదర్శి జగదీష్ పండా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శివాజీ పాణిగ్రాహి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివసిస్తున్న ఒరియా బ్రాహ్మణులు సంఘటితంగా ఉండాలని కోరారు. కూటమి ప్రభుత్వం హయాంలో బ్రాహ్మణ కార్పొరేషన్ మళ్లీ పునరావృతం చేసి పేద బ్రాహ్మణులకు అండగా నిలవాలని కోరారు.

## నేడు మండల బడ్జెట్ సమావేశం

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండల బడ్జెట్ సమావేశం ఎంపీపీ తమ్మినేని శారద అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆర్.వెంకట్రావు పేర్కొన్నారు. ఆదాయ వ్యయాలతోపాటు అంచనా విలువలతో కూడిన బడ్జెట్ రూపొందించేందుకు సంబంధిత గౌరవ సభ్యులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక శాసన సభ్యులు కూన రవికుమార్ హాజరవుతారని తెలిపారు. సభ్యుల సూచనల మేరకు మండల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు.

## కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా యారాడ

విశాలాంధ్ర - కంచిలి: జాతీయ కాపు సంఘం శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షునిగా కంచిలి మండలం గోకర్ణపురం సర్పంచ్ యారాడ ఆనందరావు నియమితులయ్యారు. ఈమేరకు జాతీయ కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కె.మురళికృష్ణనాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. పలుమార్లు సర్పంచ్‌గా పనిచేసి, గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మరో వైపు వ్యవసాయంలో మంచి అనుభవం, సామాజిక వర్గ అభివృద్ధి, సంక్షేమంలో చురుకైన పాత్ర పోషిస్తున్న ఆనందరావుకు పదవి లభించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - హిరమండలం /పాతపట్నం: శుక్రవారం పాతపట్నం మండలంలోని పెద్ద సీది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988-89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ సందర్భంగా 1988 -89 విద్యా సంవత్సరంలో టెన్త్ చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమమనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే ఎంజీఆర్ తెలియజేశారు. అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామని తెలిపారు. ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసు కోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నృత్యాభినయనికి నంది అవార్డు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం: నాట్య కళ నిరంతర సాధనతో పట్టణానికి చెందిన జి.జస్విక తన ప్రతిభకు పదును పెట్టుకుంటు శ్రోతల మన్ననలు పొంది అవార్డులు దక్కించుకుంటుంది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌కు చెందిన నృత్యమాల నాట్యకళా సంక్షేమ సంఘం, సిరి ఆర్ట్స్ సంయుక్తంగా నిర్వహించిన సంక్రాంతి పురస్కారాలు 2025లో నంది అవార్డు సొంతం చేసుకుంది. పట్టణానికి చెందిన గవలపు రమేష్ దేవకిల కుమార్తె ఏ.పి మోడల్ స్కూల్ లో 7 వ తరగతి చదువుతూ నాట్య సాధన చేస్తూ పలు పోటీలో పాల్గొని అలఓకగా ప్రదర్శనలిస్తుంది. రవీంద్ర భారతిలో నిర్వహించిన సంక్రాంతి పురస్కారాల పోటీలో ఏకపటాభినయంతో ప్రశంసలు అందుకుని నంది అవార్డు సొంతం చేసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేయగా జెస్సీ తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## వేర్ హౌస్ కార్పొరేషన్ గోదాముల అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర-పొందూరు: రాష్ట్రంలో స్టేట్ వేర్‌హౌస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూతన గోదాముల నిర్మాణాభివృద్ధి చేయడమే లక్ష్యమని రాష్ట్ర గిడ్డంగులు, గోదాముల సంస్థ ఎండీ గేదెల సురేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో స్టేట్ వేర్‌హౌస్ గోదాములను హఠాత్తుగా శుక్రవారం పరిశీలించారు. 20 వేల మెట్రిక్ టన్నులు ఉన్న గోదాంలో జీసీబీలుగా ఏడుగురు పనిచేస్తున్నామని ఆరుగురుకు మాత్రమే వేతనాలు కల్పిస్తున్నారని జీసీబీ జి.ఉమామహేశ్వరరావు స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ ఎండి సురేష్ కుమార్ దృష్టిలో పెట్టారు. ఎండీతోపాటు శ్రీకాకుళం రీజినల్ మేనేజర్ రాజశ్రీ, పొందూరు మేనేజర్ సునీత, అధికారులు ఉన్నారు.

## చెరువు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-కవిటి: ఇచ్ఛాపురం పట్టణంలోని 11వ వార్డులో ఉన్న కృష్ణ సాగర్ చెరువు పిచ్చి మొక్కలతో నిండి నిరుపయోగంగా మారిందని, చెరువును మరమ్మతులు చేస్తే ప్రజలు వినియోగించుకుంటారని కౌన్సిలర్ ఆశి లీలారాణి, రైతులు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను కోరారు. గత ఐదేళ్లు నుండి మరామ్మతులు చేయకపోవడంతో ఇటు రైతులు, ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శుక్రవారం రామయ్యపుట్టుగలోని ఆయన నివాసంలో కలిసి నిధుల మంజూరుపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ముకుందరావు, ఉమాపతి, డిల్లీరావు, ఎల్.పాపారావు, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోటదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసన్నపేట: పార్వతీపురం జిల్లా పాలకొండ పట్టణంలో వేంచేసియున్న శ్రీ కోట దుర్గమ్మ అమ్మవారును గురువారం రాత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి, ఆయన సతీమణి, సుగుణమ్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారుకు ప్రత్యేకంగా పూజలు చేసి, ఎమ్మెల్యే, రమణమూర్తి దంపతులకు తీర్థ, ప్రసాదాలు అందచేశారు.

## సెక్రటరీకి ఘన సన్మానం

విశాలాంధ్ర - పోలాకి: సంతలక్ష్మీపురం గ్రామంలో గత ఐదేళ్లుగా పంచాయతీ సెక్రటరీగా చింతాడ మహేశ్వరరావు విధి నిర్వహణలో ఆ పంచాయతీ గ్రామస్తులకు విశిష్ట సేవలందించి మంచి మన్ననలు పొందారు. అయితే ఇటీవల ఆయన గుప్పిడి పేట బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చింతాడ మహేశ్వరరావుని పంచాయతీ ప్రజలు, యువత ఘనంగా సన్మానించారు. ఈయన తన విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు ఏవైనా ఉంటే తక్షణం స్పందించేవారని ఎస్ఎల్ పురం సర్పంచ్ ప్రతినిధి వై వి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, సర్పంచ్ నేలవేణి, గ్రామస్తులు, యువకులు ఆయనకు సన్మానించారు.

## హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలి

విశాలాంధ-టెక్కలి: వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సిఐ అంబటి విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలో స్థానిక జగతిమెట్ట కూడలి వద్ద వాహనాలు తనిఖీ చేశారు. వాహనదారులు లైసెన్సు, సి బుక్ తదితర పత్రాలు పరిశీలించారు. అనంతరం హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. భద్రత విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న కానిస్టేబుల్ అభ్యర్థుల శారీరకదారుఢ్య పరీక్షలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పోలీసు కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియలో భాగంగా ఎచ్చెర్ల సాయుధ పోలీసు మైదానంలో నిర్వహిస్తున్న శారీరక దార ఢ్య పరీక్షలు శనివారంతో ముగియనున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ ప్రక్రియకు 709 మంది హాజరుకావల్సిఉండగా 479 మంది హాజరయ్యారు. వీరిలో 327 మంది అర్హత సాధించారు. గత నెల 30న ప్రారంభమైన ఈ పరీక్షలు 12 రోజుల పాటు కొనసాగాయి. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్‌ను విజయవంతం చేయండి
### కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని, దానికి తగిన కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం అంకితం కావాలని సూచించారు. జిల్లాలోని వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఇతర అధికారులతో శుక్రవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వర్చ్యువల్ గా సమీక్షా సమావేశం నిర్వహించారు. "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, విధి విధానాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి అధికారుల వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు తగిన శ్రద్ధ చూపాలని, ప్రతి విషయంలోనూ సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. జనవరి నుంచి డిసెంబర్ వరకు 12 నెలల పాటు నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి నెలకొక థీమ్‌తో ముందుకు సాగాలని హితవు పలికారు. జనవరి మాసంలో మూడో శనివారం అయిన 18వ తేదీ నుంచి న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని, గార్బేజ్ క్లీనింగ్, టాయిలెట్స్ క్లీనింగ్ చేయాలని పేర్కొన్నారు. సదరు అంశాలను సోషల్ మీడియా అకౌంట్ ద్వారా పోస్ట్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ టాయిలెట్స్, బస్ స్టాప్స్ పరిశుభ్రం చేయాలన్నారు. "స్వచ్ఛ విశాఖ" గతంలో కంటే వార్డు, పంచాయతీలు పరిశుభ్రంగా ఉన్నాయనే భావన ప్రజలలో కలిగించాలన్నారు. ప్రతి కార్యాలయంలో జిల్లా నోడల్ అధికారిని ఏర్పాటు చేసి క్లీనింగ్ చేసిన ఫోటో క్యాప్చర్ చేయాలని వాటిని సోషల్ మీడియా అకౌంటు నందు పోస్ట్ చేయాలని చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్, డీఆర్వో బీహెచ్.భవానీ శంకర్, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 25వ వార్డులో పర్యటించిన జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ 3వ జోన్ 25వ వార్డు పరిధిలోని అపూర్వ ఆసుపత్రి, కనకమ్మ వారి వీధి, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ సారిపల్లి గోవిందతో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, స్థానిక ప్రజలు, అపూర్వ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ఏఎన్ మూర్తి వార్డులోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అపూర్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశాన్ని ప్రజల ఆహ్లాదం కొరకు పార్కు కింద అభివృద్ధి పరచాలని, పార్కు అభివృద్ధికి స్వచ్ఛందంగా సహకరిస్తామని స్థానిక ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ పార్కు స్థలం యొక్క పూర్తి వివరాలతో కూడిన నివేదికను అందించాలని జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్‌ను ఆదేశించారు. అపూర్వ ఆసుపత్రి వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో వ్యర్థాలు అధికంగా ఉన్నాయని వాటిని తొలగించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్‌ను ఆదేశించారు. కనకమ్మ వారి వీధి వద్ద ఉన్న సులాభ్ కాంప్లెక్స్‌ను పరిశీలించి రోజుకు ఎంతమంది ప్రజలు సులాభ్ కాంప్లెక్స్‌ను వినియోగిస్తున్నారో నివేదిక ఇవ్వాలని, సులాభ్ కాంప్లెక్స్‌కు అవసరమగు మేరకు మరమ్మతులు చేపట్టి మౌళిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రాజేంద్ర నగర్ పరిధిలోని రెల్లి వీధి నుండి బుల్లయ్య కాలేజ్ ప్రధాన రహదారికి అనుసంధానం చేయాలని కార్పొరేటర్ కోరగా రహదారి హెల్త్ డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్నందున రోడ్డు విస్తరణకు వారికి లేఖను పంపాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే సమీ పంలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను సందర్శించి నిత్యం ఎంతమంది పేదలు భోజనం చేస్తున్నారని ఆరా తీశారు. ఈ పర్యటనలో జీవీఎంసీ అసిస్టెంట్ సిటీ ప్లానర్ మధుసూదన్‌రావు, ఏఎంఓహెచ్ బి.ప్రసాద్‌రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, కార్యనిర్వహక ఇంజనీర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా పరిషత్ స్థాయీ సంఘ, సర్వసభ్య సమావేశాలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ అధ్యక్షతన స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో శనివారం సర్వసభ్య సమావేశం జరగనుందని ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి.నారాయణమూర్తి తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సర్వసభ్య సమావేశం ఉదయం 10.30 గంటల నుంచి సమావేశ మందిరం వేదికగా కొనసాగుతుందని సభ్యులు, అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఉదయం 9.00 నుంచి 10.30 గంటల వరకు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన ఆమె ఛాంబర్ సమీపంలోని వి.సి. హాలులో, జడ్పీ సమావేశ మందిరంలో ఒకటి నుంచి ఏడు వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు వేర్వేరుగా ఉదయం నుంచి నిర్దేశిత సమయాల్లో జరుగుతాయని చెప్పారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సమావేశాలకు హాజరుకావాలని కోరారు.

## అప్పన్నను దర్శించుకున్న న్యాయమూర్తులు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి స్వామివారిని ఆయా రాష్ట్రాల న్యాయమూర్తులు దర్శించుకున్నారు. వీరికి కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు, డిప్యూటీ ఈవో రాధ, సహాయ కార్యనిర్వహణాధికారి ఎన్.ఆనంద్ కుమార్, పర్యవేక్షణాధికారి ప్రసాద్ పూలమాలలు అందజేసి ఘన స్వాగతం పలికారు. తొలుత న్యాయమూర్తులు కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని స్వామివారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చెప్పించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారిని దర్శించుకున్న న్యాయమూర్తులు జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ బి.ఎస్.భానుమతి, జస్టిస్ సుమతి, అదిలాబాద్, తెలంగాణ న్యాయమూర్తులు సంఘం అధ్యక్షులు, అదిలాబాద్ జిల్లా న్యాయమూర్తి జస్టిస్ ప్రభాకరరావు తదితరులు దర్శించుకున్నారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ సింహాచలం ఆర్టీసీ బస్ డిపో ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. సింహాచలం డిపో మేనేజర్ కె.రాజశేఖర్ ఆధ్వర్యంలో మాధవి, భారతి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), గోపాలపట్నం పోలీస్ స్టేషన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు అధికారులు మాట్లాడుతూ ద్విచక్ర నడిపేవారు హెల్మెట్, కార్ డ్రైవ్ చేసే వారు సీట్ బెల్ట్ తప్పక ధరించాల న్నారు. ఎవరైనా ప్రమాదానికి గురై గాయపడిన వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి తరలిస్తే వారికి రూ.25,000/- ప్రైజ్ మనీ అందించ బడుతుందన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - మల్కాపురం: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే గణబాబు అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌కు 10, 300 కోట్ల రూపాయలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. శుక్రవారం 59వ వార్డు హిమాచల్ నగర్ పార్టీ ఆఫీసు వద్ద పార్టీ శ్రేణులతో సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి సహకరించాలని కోరడంతో గతంలో ఇచ్చిన హామీలలో భాగంగా నిధులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆహారం తయారీపై విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం నేల్తేరులో గల కస్తూరిబా కళాశాల విద్యార్థినిలకు ఇంటర్న్ షిప్‌లో భాగంగా ఫుడ్ ప్రాసెసింగ్ గర్ల్స్ చైల్డ్ అభివృద్ధి అధికారి ఖలేషా బేగం, కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య అధికారుల ఆధ్వర్యంలో ఆనందపురం జంక్షన్‌లో గల బాలాజీ స్వీట్స్ బేకరీలో విద్యార్థులకు ఆహారం తయారీ విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉక్కుకు ఆర్థిక ప్యాకేజీ ప్రకటనపై హర్షం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక ప్యాకేజి ప్రకటించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఎన్‌డీఏ ప్రభుత్వానికి సీపీఐ నాయకులు యేల్లేటి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. 1436 రోజులుగా స్టీల్‌ప్లాంట్ దీక్షలు, ఉద్యమ కార్యక్రమలులో పాల్గొన్న కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉక్కు కార్మికుల జీవితాల్లో నిజమైన సంక్రాంతి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం కార్మికులకు మొత్తం నాలుగు నెలల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలకై ఎదురు చూస్తున్న ఆర్ కార్డు నిర్వాసిత నిరుద్యోగులకు ఉక్కులో శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు.

ఘనంగా గొర్లె రాము నాయుడు జన్మదిన వేడుకలు

## లయోలా వృద్ధాశ్రమానికి 25 వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ గొర్లె రామునాయుడు పుట్టినరోజు వేడుకలు స్థానిక తాండ్ర పాపారాయుడు కళ్యాణ మండపంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ స్థానిక కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు సహా పరవాడ సబ్బవరం పెందుర్తి మండలాలకు చెందిన బిజెపి నాయకులు సమక్షంలో రామునాయుడు కేకు కత్తిరించగా వారంతా ఆయనకు ఆప్యాయంగా తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు, వృద్ధులకు పండ్లు, చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసిన రామునాయుడు స్థానిక లయోలా వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా లయోలో వృద్ధాశ్రమం అభివృద్ధి కోసం 25 వేల నగదును ఆ సంస్థ వ్యవస్థాపకుడు దొడ్డి ప్రకాశరావుకు బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు చేతుల మీదుగా గొర్లె రాము నాయుడు అందజేశారు. అనంతరం పరమేశ్వరరావు, రామునాయుడు మీడియాతో మాట్లాడుతూ 25 ఏళ్లుగా వందలాదిమంది మంది అనాధలు వృద్ధులు వికలాంగులకు సేవలందిస్తున్న లయోలా వృద్ధాశ్రమానికి చేయూత నివ్వడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార హక్కు చట్టం ప్రతినిధి వద్దాది ఉదయ్ కుమార్ బిజెపి విశాఖ జిల్లా కార్యదర్శి నాదెళ్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 26న మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - మల్కాపురం: పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా జరుగు మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని మాజీ శాసన సభ్యులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ అరుణ కుమారి దంపతులకు శుక్రవారం ఆ సంస్థ ఫౌండర్, 60వ వార్డ్ కార్పొరేటర్ పివి సురేష్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు రాయపు రెడ్డి అనిల్ కుమార్, డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్, 92వ వార్డ్ అధ్యక్షులు గొర్లె అప్పల స్వామి నాయుడు, మళ్ల శివ, ఎస్సీ, ఎస్టి సెల్ మోనటరింగ్ కమిటీ మెంబర్ పూంది మల్లేశ్వరరావు, దొడ్డి సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
శ్రీకాకుళం
శనివారం 18, జనవరి 2025

## రైల్వే అభివృద్ధి పనులు పరిశీలించిన జెడ్ఆర్‌యుసిసి సభ్యులు

**విశాలాంధ్ర-కవిటి:** ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్లో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులను జెడ్ ఆర్ యు సి సి సభ్యులు శ్రీనివాస్ రౌలో శుక్రవారం పరిశీలించారు. ఈస్ట్ కోస్ట్ జనరల్ మేనేజర్ రైల్వే వారు ఫిబ్రవరి 1వ తేదీన ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ పర్యటించున్నందున స్టేషన్లో సమస్యలు గుర్తించి జనరల్ మేనేజర్ కు వినతి పత్రం తయారు చేసి సమస్యలు పరిష్కరించేందుకు అలాగే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులు నార్త్ క్యాబిన్ నుండి స్టేషన్‌కు తారు రోడ్డు, చిల్డ్రన్ పార్క్, కాంపౌండ్ వాల్, ఓవర్ బ్రిడ్జి పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఇంజనీర్ సుర్జిత్ మహంతి,సైటీ ఇంజనీర్ భీమసేన్ పట్నాయక్, స్థానిక సీనియర్ టీడీపీ నాయకులు కాళ్ళ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## మాసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

**రెంటికోట సర్పంచ్ సాసనపూరి తిరుమల**

**విశాలాంధ్ర-పలాస:** క్రీడలే మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని మండలం రెంటికోట పంచాయతీ సర్పంచ్ సాసనపూరి తిరుమల అన్నారు. సంక్రాంతి పండుగల సందర్భంగా కొయిట క్రీడా మైదానంలో ఆర్ పి యల్ సీజన్-5 టోర్నమెంట్ ను సాసనపూరి తిరుమల, మాజీ ఎంపీటీసీ హెురియా మోహనరావు ప్రారంబించారు. గురువారం రాత్రి హెూరా-హెూరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ప్రవీణ్ టీం మరియు ఈశ్వర్ టీం తలపడగా తొలిత బ్యాటింగ్ చేసి పది ఓవర్లు కు 88 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ కి దిగిన ప్రవీణ్ టీం 60 పరుగులకే ఆల్ ఔట్ అయి వెనుదిరిగింది.ఫైనల్ మ్యాచ్ లో ఈశ్వర్ టీం గెలుపొంది ట్రోఫీ ని కైవసం చేసుకున్నారు .అలాగే రన్నర్ టీం ప్రవీణ్ టీం కు మాజీ ఎంపీటీసీ హెురియా మోహనరావు ట్రోఫీ ని అందజేయగా, విన్నింగ్ టీంకు రెంటికోట పంచాయతీ సర్పంచ్ సాసనపూరి తిరుమల అందజేశారు.ఆనంతరం సర్పంచ్ సాసనపూరి తిరుమల మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు పూర్తిగా తీసుకోవాలని అన్నారు. గ్రామీణ క్రీడలు మరుగున పడిపోతున్నాయని వాటిని పునర్జీవనానికి గ్రామీణులు కృషి చేయాలని అన్నారు. యువత ఆరోగ్యం గా ఉండాలంటే క్రీడలు ఆడాలని, గెలుపు ఓటమి సహజం అని అన్నారు, ఒక గెలుపు వంద ఓటములకు సమానమన్నారు. అనంతరం ట్రోపిలను గ్రామస్థుల సమక్షంలో విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి రమణమూర్తి, నర్తు క్రిష్ణారావు,హెురియా మహేష్,అలేటి రాజు, హెురియా నిరాకార, పుత్సకాయల జగ్గారావు, గుమ్మడి కాంతారావు,బొండాడ మాధవరావు ఆర్ పి యల్ సీజన్-5 నిర్వహకులు, క్రీడాకారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## అవకతవకలు లేకుండా నాకు తగు న్యాయం చెయ్యాలి

**వికలాంగుడు పెద్దిన వై కమల్‌కుమార్**

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్:** డాక్టర్.బి.ఆర్ నుండి మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ పూర్తి చేసానని, అవకతవకలు లేకుండా తగు న్యాయం చెయ్యాలని, వికలాంగుడు పెద్దిన వై.కమల్‌కుమార్ అన్నారు. శుక్రవారం జరిగిన విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ లో వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ నేను శ్రీకాకుళంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అసిస్టెంట్ లైబ్రేరియన్ పదవికి దరఖాస్తు చేయాగా, తుది మెరిట్ జాబితాలో నా మెరిట్ సంఖ్య 82. అయితే, నా అర్హత కోసం నిర్దేశించిన అర్హత లేదనే చూపిస్తుందని, తాత్కాలిక మెరిట్ జాబితా ప్రచురించబడిన తర్వాత, నేను రిజిస్ట్రార్ ఆఫ్ డా. బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ నుండి ధృవీకరించబడిన సర్టిఫికేట్‌తో పాటు ఫిర్యాదును మెడికల్ కాలేజీలో జరిగిన గ్రీవెన్స్ లో సమర్పించానని, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ లో బిఎల్.ఐ.ఎస్.సి అనేది ఇంటిగ్రేటెడ్ గా ఉంటుందని సర్టిఫికేట్ స్పష్టంగా పేర్కొందన్నారు. మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సు పూర్తి బిఎల్.ఐ.ఎస్.సి సిలబస్‌ను కలిగి ఉందని నిర్ధారిస్తుందని, ఈ అధికారిక వివరణను సమర్పించినప్పటికీ, నా అర్హత తుది మెరిట్ జాబితాలో పరిగణించబడలేదన్నారు. మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సు అనేది బిఎల్.ఐ.ఎస్.సి పాఠ్యాంశాలను కలిగి ఉన్న సమీకృత ప్రోగ్రామ్ కాబట్టి, నిర్దేశించిన అర్హతతో సమానంగా పరిగణించబడాలని, నా అర్హతను పునఃపరిశీలించవలసిందిగా నేను కమిటీని అభ్యర్థిస్తున్నానని, విజయనగరం మెడికల్ కాలేజీ, బిసి వెల్ఫేర్ రిక్రూట్మెంట్, అన్ని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు (ఉదా. ఎస్.ఎస్.సి, సిఎస్ఎల్ఆర్ , కెవిఎస్, ఎన్వీఎస్, ఎయిమ్స్ మొదలైనవి)తో సహా ఇతర నియామక ప్రక్రియలలో ఇలాంటి అర్హతలు ఆమోదించబడ్డాయి. నేను అందించిన డాక్యుమెంటేషన్‌ను పూర్తిగా సమీక్షించాలని నేను హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నానని, అసిస్టెంట్ లైబ్రేరియన్ స్థానానికి నా విద్యార్హత నాకు అర్హత కలిగిస్తుందని, కావునా అవకతవకలు లేకుండా నాకు తగు న్యాయం చెయ్యాలని వినతిపత్రం విభిన్న ప్రతిభావంతుల గ్రీవెన్స్ లో అందజేశానని కమల్ కుమార్ తెలిపారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సిఐ అంబటి విజయ్ కుమార్**

**విశాలాంధ్ర-టెక్కలి:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ దూరంగా అవగాహన తప్పనిసరిగా ఉండాలని సీఐ అంబటి విజయ్ కుమార్ అన్నారు. పోలీస్ శాఖ ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండలంలో స్థానిక పరశురాంపురం, బూరగం గ్రామంలో శుక్రవారం గ్రామస్తులకు రహదారి భద్రతపై, మహిళల రక్షణపై, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలుపై, అవగాహన కార్యక్రమాన్ని సీఐ విజయ్ కుమార్, ఎస్సై రాము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రహదారి భద్రతలు పాటించకపోవడంతో ఈ మధ్యకాలంలో రహదారి ప్రమాదాలతో అనేకమంది మృతి చెందుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతలు పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్ కు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. అలాగే చైన్స్ స్నాచింగ్, సైబర్ మోసాలు ఈమధ్య ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలు సేవించడం ఆరోగ్యానికి హానికరమని, ఈ మధ్య కాలంలో ఎక్కువమంది మాదకద్రవ్యాలను ఉపయోగించి అనారోగ్యపాలై మృతి చెందుతున్నారని తెలిపారు. కొంతమంది దాన్నివ్యసనంగా, కొంతమంది ఆనందం కోసమని, లేదా క్షణిక ఆనందం కోసమని లేదా రకరకాల పరిస్థితులను తట్టుకోలేక ఇటువంటి వ్యసనాలకు లోబడుతున్నారని, మాదక ద్రవ్యాల పై ప్రతి ఒక్కరూ..దూరం ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఎవరైనా ఇటువంటి మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేయడం కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇలా మరికొన్ని వాటిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వల్లభ నారాయణస్వామి యాత్ర

**విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్:** ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి, ఐకమత్యంతో మెలగాలని అప్పుడే గ్రామాలను కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోగలమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలం నైరా గ్రామంలో వల్లభ నారాయణస్వామి రథయాత్ర మహెూత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ శుక్రవారం పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు శంకర్‌ను శాలువాతో సత్కరించి, మెమోంటోను అందజేశారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో గ్రామాల్లో మరల అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి 15వ ఆర్థిక సంఘం నిధులను కాజేసి గ్రామాలను పూర్తిగా నాశనం చేశారన్నారు. కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్ శక్తి, పరిశుభ్రత వంటి కార్యక్రమాలు కూడా నోచుకోక పల్లెలన్నీ దీనవస్థలో నిలిచి పోయాయన్నారు. గత ప్రభుత్వంలో కనీసం బ్లీచింగ్ కొనే పరిస్థితి కూడా ఉండేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖపై ప్రత్యేకంగా దృష్టిసారించి కేంద్రం నుండి నిధులను తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. రికార్డు స్థాయిలో 13 వేల గ్రామసభలను ఒకేరోజు నిర్వహించి పల్లె పండగల పేరుతో అభివృద్ధి పనులను గుర్తించారన్నారు. సంక్రాంతి నాటికి ఆయా పనులను ప్రారంభించి గ్రామాలకు కొత్త శోభ తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రామస్తులంతా ఈ రథయాత్ర ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు పూజలు నిర్వహించారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ.11,500 కోట్ల ప్యాకేజీ

**కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు హర్షం**

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం రూ.11,500 కోట్ల ప్యాకేజీని మంజూరు చేసినట్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో, ఈ విజయం కేవలం ఒక ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదని, ఇది వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికుల విజయం, ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వం, పట్టుదల, నిబద్ధత యొక్క శక్తికి నిదర్శనమని అన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార్ స్వామిలకు రామ్మోహన్ నాయుడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికుల అచంచలమైన స్ఫూర్తికి ఆయన ప్రశంసలు కూడా తెలిపారు. గత ఐదేళ్లలో వైజాగ్ స్టీల్ ప్లాంట్, సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సమస్యలను పార్లమెంట్‌లో అవిశ్రాంతంగా లేవనెత్తినట్లు రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు కేవలం ఒక వారం వ్యవధిలో, సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు శంకుస్థాపన, వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ వంటి రెండు ప్రధాన విజయాలను సాధించామని ఆయన అన్నారు. ఈ విజయం ప్రతి తెలుగు వారికి సంక్రాంతి కానుకగా నిలుస్తుందని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఐకమత్యం, సకల్పం తో పోరాడిన ఈ విజయం ప్రతి తెలుగు వారికి సంక్రాంతి కానుకగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

## కబ్జా చేస్తున్న సోషల్ క్లబ్ స్థలాన్ని అమ్మితే రిజిస్ట్రేషన్లు ఆపండి

**- సబ్ రిజిస్టర్‌కు ఫిర్యాదు**

విశాలాంధ్ర-పొందూరు: మండల కేంద్రంలో కోట్లాది విలువచేసే సోషల్ క్లబ్ స్థలాన్ని కబ్జాలు చేసేవారు రిజిస్ట్రేషన్లుకు వస్తే నిలుపుదల చేయాలని పొందూరు మేజర్ పంచాయితీ సర్పంచ్ రేగిడి లక్ష్మి తో కూడిన సోషల్ క్లబ్ సభ్యులతో కూడిన బృందం శుక్రవారం ఇన్‌చార్జ్ సబ్ రిజిస్టర్ సంతోష్ కు ఫిర్యాదు చేశారు. సోషల్ క్లబ్ స్థలం స్థలానికి సంబంధించిన ఎటువంటి లావాదేవీలు జరగకుండా చూడాలని వారు కోరారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు లావాదేవీలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. దొరికే కాడికి వచ్చిందే దక్కుడుగా చూస్తున్న స్వార్థపరుల ఆటలు కట్టించడానికి స్థానిక ప్రజా సంఘాలు దృష్టి పెట్టి సోషల్ క్లబ్ స్థలాన్ని రక్షించుకోవాలన్నారు.

## విద్యార్థి గల్లంతు

**విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు :** మండలం వజ్రపుకొత్తూరు గ్రామానికి చెందిన జంగం తరుణ్ శుక్రవారం వజ్రపుకొత్తూరు బీచ్‌లో సముద్ర స్నానంనకు వెళ్లి గల్లంతైనట్లు తోటి స్నేహితులు తెలిపారు. తరుణ్ పలాసలో ఇంటర్ చదువుతున్నారని తల్లిదండ్రులు జంగం హేమంత్, సుమంతి తెలిపారు. ఇంత వరకు తరుణ్ ఆచూకీ తెలియలేదని తెలిపారు. కేసు నమోదు చేసి గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు :** మండలంలో నగరంపల్లి ఉన్నత పాఠశాల 1989-90 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం నగరంపల్లి ఉన్నత పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బులోజు శశిభూష్ మాట్లాడుతూ తనతో పాటు చదువుకున్న తన స్నేహితులను చూసి చాలా ఆనందంగా ఉందని, చిన్నతనం చేసే అల్లర్లు జ్ఞాపకం తెచ్చుకొని ఆనందంగా ఉందన్నారు. అలాగే తమకు విద్య నేర్పించిన గురువులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో కేశవరావు, పార్వతి, చంద్రకళ, నిర్మల దాలిబందు, మాధవరావు, రమేష్, ధర్మారావులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడు నర్తుకు ఘన సన్మానం

**విశాలాంధ్ర-పలాస:** పలాస మండలం రెంటికోట గ్రామానికి చెందిన క్రీడాకారుడు నర్తు క్రిష్ణారావుకు రెంటికోట క్రీడాకారులు మరియు సర్పంచ్ శాసనపురి తిరుమల, మాజీ ఎంపీటీసీ హెురియా మోహనరావు శుక్రవారం ఘనంగా సన్మానించి మెమొంటును అందజేశారు.అనంతరం సర్పంచ్ తిరుమల మాట్లాడుతూ ఇలాంటి సన్మానాలు పొందాలంటే అర్హత ఉండాలని కృష్ణారావు క్రీడల్లో ఎంతో ప్రతిభ చూపి క్రీడాకారులకు మార్గదర్శకుడు అయ్యాడని అన్నారు . ఈయన గొప్ప ఆటగాడని, కెప్టెన్ బాధ్యతలను నిర్వర్తించి తోటి క్రీడాకారులకు దిశ నిర్దేశం చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సాసనపూరి తిరుమల, ఎక్స్ ఎంపీటీసీ హెురియా మోహనరావు, రెంటకోట పంచాయతీ క్రీడాకారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కింతలిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**విశాలాంధ్ర-పొందూరు :** మండలంలోని కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరి గురించి ఒకరు తెలుసుకుంటూ, అలనాటి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సత్కరించారు.

## రబీ వరిలో నీటి యాజమాన్యంపై దృష్టి సారించాలి

**విశాలాంధ్ర-నరసన్నపేట:** రబీ సీజన్‌లో వరి పంటకు నీటి ఎద్దడి లేకుండా సాగునీటి యాజమాన్యంపై రైతాంగం దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి, కె.సునీత అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని చిక్కాలవలస పంచాయితీ పరిధిలోని మామిడివలస గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా రైతు సేవా కేంద్రానికి హాజరైన రైతులను ఉద్దేశించి ఏఓ, సునీత మాట్లాడుతూ రబీలో అపరాలు పండించే రైతాంగం పంటకు బూడిద తెగులు రాకుండా పురుగు మందులు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ముంజ రంగనాయకులు, మొయ్యి లచ్చుంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్టీఆర్ 29వ వర్ధంతి రక్తదానం శిబిరం ఏర్పాటు

**విశాలాంధ్ర-ఆమదాలవలస :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నంద మూరి తారక రామారావు 29వ వర్ధంతి సంద ర్భంగా స్థానిక ఫ్లైఓవర్ బ్రిడ్జ్ దిగువ ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్థానిక శాసనసభ్యుల కూన రవికుమార్ మాలవేసి ఘన నివాళులర్పించనున్నారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసే రక్తదాన శిబిరాన్ని విజయ వంతం చేయాలని తెలుగుదేశం పార్టీ కార్యాల యం ఒక ప్రకటనలో తెలిపింది. పేదవానికి కూడు, గూడు, గుడ్డ అన్న నినాదంతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. ఎన్నో సమీకరణలకు సంస్కరణలకు ఆధ్యు డు అతను అభ్యుదయ భావాలను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేసే దిశగా వాట్సాప్ గవర్నెన్స్ ప్రవేశ పెట్టనున్నారు. విజన్ ఉన్న చంద్రబాబు నేతృత్వంలో 20 20 అమలు జరిపితే ఎన్నో విమర్శలు వచ్చాయి. నూతనంగా విజన్ 2047 అమలు జరపడంలో భాగంగా వెజినరీ ఏర్పాటు చేస్తుంది. అప్పటి విజనరీని విమర్శించిన కొందరు ఇప్పుడు ఆ ఫలితాలను అనుభవిస్తూ ఈ గవర్నెన్స్, మీసేవ కేంద్రాలు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అంద డంతో పాటు పారదర్శక పాలన అందుతుందని తెలుగుదేశం వర్గాల భావిస్తున్నాయి. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు 147 సేవలను మరింత చేరు చేయడమే ప్రభుత్వ ఉద్దేశం.

## జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట

**- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విశాలాంధ్ర -శ్రీకాకుళం టౌన్:** సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించే పాత్రికేయుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయంలో జిల్లావాణి చానల్ రూపొందించిన క్యాలండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవసమాజ నిర్మాణానికి పాత్రికేయులు చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయం అన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో పాత్రికేయవృత్తి ఎన్నో సవాళ్లు ప్రతిసవాళ్లు ఎదుర్కొని నిలబడాలని నీతి. నిజాయితీ, నిబద్ధత. జర్నలిస్టులకు ప్రధానమని కలెక్టర్ అన్నారు. జర్నలిస్టుల సమస్యలు తమ దృష్టిలో పెడితే దాన్ని పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి శాసపు జోగినాయుడు, మీడియా ప్రతినిధులు ఎం.ఏ.వి. సత్యనారాయణ, పి. హేమసుందర్, జిల్లావాణి లోకల్ చానల్ ప్రతినిధి పి.ఈశ్వరరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అహ్మద్ ఖాన్ తమ ఛాంబర్లో జిల్లావాణి క్యాలండర్ ఆవిష్కరించారు.

## కొర్లకోటలో సందడి చేసిన సినీ హీరో

**విశాలాంధ్ర -ఆమదాలవలస:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కొండ కోట గ్రామంలో సినీ హీరో దీపక్ సరోజ్ సందడి చేశారు. రమణ కుమారి నర్సింగరావు దంపతుల కుమారుడు బాల నటుడిగా సినీ హీరోగా పలువురిని మెప్పించారు. వారి స్వగ్రామం ఆమదాలవలస మండలం కొర్లకోట. సంక్రాంతికి సొంత గ్రామానికి విచ్చేసిన దీపక్ సరోజ్ ను పలువురు ఆత్మీయ పరామర్శలు చేశారు. విశాఖపట్నంలో స్థిర నివాసం ఉంటూ మంచి పేరు ప్రత్యేకతలు తెచ్చుకుని ఇటీవల రిలీజ్ అయిన రోటి కపడ రొమాన్స్ కమిటీ కుర్రోళ్ళు సందీప్ సరోజ్ నటించడం జరిగింది. అలాగే మిణుగురులు సినిమాలో నటించినందుకు దీపక్ సరోజ్ కు నంది అవార్డు వచ్చింది. సిద్ధార్థ రాయ్ సినిమాలో నటించడం జరిగింది. ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామానికి చెందిన మీరు మరెన్నో మంచి సినిమాలు తీస్తూ ప్రజల అదర అభిమానాలు పొందుతూ మంచి పేరు ప్రఖ్యాతలను ఆమదాలవలకు తీసుకొరావాలని పలువురు కోరుతూ అభినందనలు తెలియజేయడం జరిగింది.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణహానికి మార్గం

**- ఎస్సై సత్యనారాయణ**

**విశాలాంధ్ర-పొందూరు :** టూ వీలర్స్ ప్రయాణికులు హెల్మెట్ లేని ప్రయాణం చేస్తే ప్రమాదాలకు దారితీస్తుందని పొందూరు ఎస్సై సత్యనారాయణ వాహనచోదులకు అవగాహన కల్పించారు. రాపాక జంక్షన్ లో టూ వీలర్స్ డ్రైవ్ చేసే యువకులు చాలా జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. ప్రమాదాలు జరిగితే మీ కుటుంబం మీ పై పెట్టుకున్న అసలు అడియాసలు చేస్తారా అంటూ యువకులకు ప్రశ్నించారు. నిను కన్న మీ తల్లిదండ్రులు టెన్షన్ లేని జీవితం మీరు ఇవ్వాలనుకుంటే రోడ్డు ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతివాహనదారుడు హెల్మెట్ వినియోగించాలని అవేర్నెస్ కల్పించారు. పిన్న వయసులోనే మద్యం సేవించి వాహన ప్రయాణం చేస్తున్న పిల్లలు రోడ్డు ప్రమాదానికి బలైపోతున్నారని ప్రయాణంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా

**విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం:** పేకాట, కోడి పందేలు నిర్వహణ, బహిరంగా మద్యం గంజాయి వినియోగానికి శ్రీకా కుళం గ్రామీణ శివారు ప్రాంతాల్లో అనుకూలంగా ఉండే ప్రదేశాలపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా కొనసాగుతుంది. బహిరంగంగా మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, గంజాయి వినియోగించిన వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తండేవలస, నైరా, సింగుపురం, పొన్నం, బట్టేరు పలు గ్రామీణ ప్రదేశాలలోతో పాటుగా ఆయా పరిసర ప్రదేశాలలో పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి వినియోగించిన, పేకాట, ఈవ్ టీజింగ్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినవారు పట్టుబడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం నగరం డ్రోన్ కెమెరాల నిఘా నీడలో ఉందని యువత మత్తు పదార్థాలకు బానిసై నిర్మానుష్యమైన ప్రదేశాల్లో తిరగవద్దని తెలిపారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## కవిటి బీచ్ మిత్ర బృందంతో ప్రభుత్వ విప్

**విశాలాంధ్ర-కవిటి:** ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ శుక్రవారం కవిటి బీచ్‌లో బాల్యమిత్రులు, బ్యాడ్మింటన్ క్రీడాకారులతో విహారయాత్రలో సరదాగా గడిపారు. ఉదయం సరుగుడు తోటల్లో భోజనాలుచేసి అనంతరం సాయింత్రంలో స్నేహితులతో ఆనందాన్ని పంచుకున్నారు. స్నేహితులు కూడా ప్రభుత్వ విప్ అని మరిచిపోయి బాల్యంలో గడిపిన సంఘటనలు గుర్తుచేసుకొని సంతోషం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్, మాజీ జడ్పీటీసీ బెందాళం రమేష్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు బెందాళం చిట్టిబాబు, మాజీ సర్పంచ్ పాండవ చంద్రశేఖర్, తమరాల జయరాం, బల్లెడ రవి, బి రమేష్, పి శ్రీను, బి.సురేష్, బి. ఉమాశంకర్, పి ఉమామహేష్, పి.మణిబాబు, బి.విశ్వనాథం, సాయి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.